కథానిక

# విపర్యయం

## ఆచార్య కొలకలూరి ఇనాక్

ఇది 'నా పెళ్ళి' కార్డు ఇచ్చాడు యోగి. 'ఇది నీ చావు' నిద్రమాత్రల పొట్లం ఇచ్చాడు. తీసుకొంది సునీత 'ఇక నీ యిష్టం' లేచాడు.

'వస్తే నీ పెళ్ళికి రావాలి, లేకపోతే నేను చావాలి, అంతేనా? అడిగింది.

'కరెక్ట్' లేచాడు. 'ఏ మాట చెప్పా?' యోగి వెళ్ళిపోయాడు.

కార్డు ఊహించినట్లుగానే వుంది. పొట్లంలో డజను మాత్రలున్నాయి.

తెచ్చుకొన్న కాఫీ అలాగ్గే వుంది. వెతుక్కొంటూ వచ్చిన వాడు వెళ్ళిపోయాడు.

తానేమాటా యోగితో చెప్పదు. చెప్పటానికి తానుండదు. అతను వచ్చే సరికి తన శవం వుంటుంది.

తాను పబ్లిక్‌గా చావాలి. తాము మామూలుగా కూర్చొనే ఈ కార్నర్‌లో ఈట్ బిల్ మీద, ఈ కుర్చీలో, ఒక గంట లోపల శవం తాను.

యోగి పెళ్ళికి తాను వెళ్ళికి తాను వెళ్ళకూడదు వెళ్ళలేదు. కాఫీతో నిద్రమాత్రలన్నీ మింగాలనుకొంది. కాఫీ చల్లారిపోయింది. పొట్లం విప్పలేదు. కాఫీ తాగలేదు. అది మరీ చల్లబడిపోతూ వుంది.

'యోగి రాలేదా?' ఎవరో అడిగారు. 'వచ్చి పోయాడు' చెప్పింది. 'పెళ్ళట' అంటే 'ట' అంది.

సునీత, యోగి ఫ్రెండ్స్ అనీ, ప్రేమికులనీ, పెళ్ళి చేసుకొంటారనీ, యూనివర్సిటీలో తెలియని వాళ్ళు లేరు.

'ఇది మోసం కదా!' అవునో కాదో సునీతకు తెలియదు. కళ్ళలో నీళ్ళింకి పోయాయి.

సునీత మళ్ళీ కాఫీ తెప్పుకొంది. బోయ్ చల్లారిన కాఫీ తీసి టేబుల్ తుడిచాడు.

ఆమె కాఫీ తాగబోయింది. కాఫీ కషాయం. చేదు, విషయం దూరంగా నెట్టింది.

ఆమెకు కాఫీ చల్లారటం తెలిసింది. చేదుగా వుండడం తెలిసింది. చావదలచుకొన్న మనిషికది విషమనీ తెలిసింది. రుచి తెలుస్తున్నందుకు ఆమెకు ఆశ్చర్యంగా వుంది.

యోగి కార్డంటే ఇవాళ ఇచ్చాడు కానీ, పెళ్ళని నెల ముందే చెప్పాడు. కాబోయే పెళ్ళాం ఎంతో అందగత్తె అనీ చెప్పాడు. కట్నం కానుకల గొప్ప చెప్పాడు.

తాను విన లేకపోయింది. నేను బతకలేనంది. చనిపోతానంది.

చావమన్నాడు. నవ్వాడు. తాను ఏడ్చింది. ఆ రోజు పోయాడు. ఈ రోజు వచ్చాడు.

సునీత ఈనెలంతా ఏడ్చింది. కళ్ళలో నీళ్ళున్నా వృధాగా ఖర్చయి పోయాయి. చూచే వాళ్ళు లేరు. తుడిచే వాళ్ళు లేరు. సాధించింది లేదు. సునీత మనిషి మనిషిగా లేదు.


అమృతంలాంటి కన్నీరు అక్రమంగా కంటిలో పట్టు తప్పి చెక్కిలి మీదికి బదిలీ అయింది. అది మళ్ళీ వుట్టి నయు చేరలేదు. తాను స్వగ్రామం పోలేదు. వున్నచోటే వుండలేదు. పరిశోధన సాగించలేదు.

స్వస్థలమంటే భయం. యూనివర్శిటీ అంటే అసహ్యం. యోగి అంటే రోత. తన మీద తనకు కంపరం బతకాలని లేదు.

నెలంతా ఎలా గడచిందో తెలియదు.

సునీత స్కాలర్, పి.హెచ్‌డి. చేస్తూ వుంది. మేథ్స్ డిపార్ట్‌మెంట్. ఎం.ఎస్సీలో యూనివర్శిటీ ఫస్టు రెండు రికార్డు బద్దలు కొట్టింది. మూడు గోల్డ్ మెడల్స్ సాధించింది. యు.జి.సి. నెట్‌లో క్వాలిఫై అయింది. నూటికి ఒకరో ఇద్దరూ క్వాలిఫై అయ్యే పరీక్ష. ఇవాళ జె.ఆర్.ఎఫ్. వస్తుంది. రేపు కలెక్టరు అవుతుంది. వర్తమానం బాగా వుంది. భవిష్యత్తు దివ్యంగా వుంటుంది. అయినా డిపార్టుమెంటుకు (పోబుద్ధి)పుట్టడం లేదు. అసలు యూనివర్శిటీలోనే వుండాలనిపించడం లేదు.

పల్లెకు పోలేదు. తల్లి తన చిన్నతనంలోనే చనిపోయింది. తండ్రి మళ్ళీ పెళ్ళి చేసుకొన్నాడు.



సవతితల్లి తల్లికాదు. ఇంటావిడా సంతానం. మనుష్యులనిండా ఆకలి. దారిద్ర్యం. తనను అవ్వ సాకింది. చదివించింది. ఇప్పడవ్వలేదు. పల్లెలో తనకెవరూ లేరు. తండ్రి వున్నా లేనట్లే.

ఎవర్నో ప్రేమించిందట. పెళ్ళాడుతుందట. ఉద్యోగం వెలగబెడుతుందట. పట్నంలోనే వుంటుందట. పల్లెకు రాదట అని చీటూలు పల్లెలో చెప్పుకొన్నారు.

ఈ పరిస్థితుల్లో, చితికిన గుండెతో సునీత పల్లెకు పోలేదు. ఉండలేదు. ఉండే చోటు లేదు. ఆదరించే వాళ్ళు లేరు కన్నీరు తుడిచే వాళ్ళు లేరు. ఆకలి, దారిద్ర్యం, కన్నీరు – అంతే తనవారసత్వం.

చేదు కాఫీ వదిలిస్తే చల్లారిపోయింది. మళ్ళీ కాఫీ తెప్పుకొంది. బాగుంది. చిత్రం తనకు రుచి తెలుస్తూ వుంది. నిద్ర మాత్రల పొట్లం విప్పబోయింది.

విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధకులు – ఇరవై ముప్పై ఏళ్ళ మధ్య వాళ్ళు, యౌవనం మీద ఎక్కి తిరిగే వాళ్ళు – ఒంటరిగా, జంటలుగా, గుంపులుగా, కేంటిన్‌లోకి పోలోమని వచ్చారు. చుట్టూ కూర్చున్నారు.

సునీత పొట్లం విప్పలేదు.

వాళ్ళు కాఫీ తాగుతున్నారు. కబుర్లు నములుతున్నారు. కాలం మింగుతున్నారు. వస్తున్నారు. వెళుతున్నారు సునీత కదల్లేదు.

జంటల కథలు వేరు. సౌందర్యం చిందుతుంది. అనువాదం పెరుగుతుంది. సంతోషం పండుతుంది. ఆనందం తింటారు. ఉద్యోగం ఊపిరి పీలుస్తారు. సమయం పెనుగులాడుతుంది. కూర్చోలేని, విలవ లేని, తాగలేని శరీరాలు తొందరపడతాయి. అశాంతిగా తిరుగుతాయి. మూగరాగాలు తీస్తాయి.

ఆరాగమే ఒకవ్వడు ఇంద్రధనస్సు అయింది. ఎన్ని రంగులు. ఎన్ని సొగసులు. ఎంత ఆనందం. ఎంత తీపి కన్నీరు.

యోగి యోగ్యుడే. అందగాడే. మాటకారే. మంచివాడే. ఏం లాభం? మనసు లేదు. మనిషి

కాదు.

తాను రీసెర్చిలో చేరినప్పుడు రేంక్ చూసి మెచ్చుకొన్నాడు. మార్కులు చూసి అభినందించాడు. అంతటితో ఆగలేదు. కళ్ళు మెరుపన్నాడు. వళ్ళు తళుకన్నాడు।.

అటువంటి క్షణాల్లోనే వళ్ళు తెమ్మెటి తెమ్మెర తెప్ప మీద తేలిపోయేది. గుండె కొనలో కోకిల కూత వినిపించేది. రంగు రంగుల సీతా కోక చిలుకలు సుతారంగా విలాసంగా తలనిండా కమ్ముకొనేవి. మనస్సంతా ఉరుమురిమి, మెరుపు మెరిసి, వాన కురిసి, ఇంద్రధనస్సు రంగులతో ఉయ్యాలలూగేది.



ఫలితం? నెల తప్పింది. భయపడలేదు. ఎబార్షన్ చింతించలేదు. అయినా అదే ఉదయం. అదే సంధ్య. అదే గాలి అదే గిలిగింతలు. అవే అందాలు. మళ్ళీ ఎబార్షన్.

'ఎబార్షన్ నెందుకు?'

'ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోంకదా?'

మళ్ళీ మామూలే! సూర్యోదయం. కోరిక రెక్కలు తొడుగుతుంది. సాయంకాలం విచ్చుకొంటుంది. రాత్రి నిశ్శబ్దం.

మూడేళ్ళు గడిచాయి. యోగి 'థీసిసు' సబ్మిట్ చేశాడు. తాను వెనుకబడి పోయింది. ఏమీ వర్కు జరగలేదు. మనస్సు నిలవటం లేదు. బుద్ధి పని చేయదు. వంటినిండా సీతాకోక చిలుకలు. ఇంద్రధనస్సులు. కోకిల కూతలు.

ఆ రోజు డబుల్ కాట్ మీద యోగి తాను!

ఆరోజే తనకు మొదటి రోజు. శరీరంలో ప్రతి అణువూ నృత్యం చేసింది. 'ఇదింతవరకూ అస్పృశ్యం. ఇప్పడిది స్పృశ్యం. నేనే స్పృశించాను' అన్నాడు యోగి.

ఇంతవరకు ఏ పురుషుడు తాకని నీ శరీరాన్ని నేను తాకాను అంటున్నాడనుకొని 'అవును' అంది సునీత.

కానీ అతను అంటున్నది వేరు. 'నువ్వు అంట రాని దానివి. అయినా నేను అంటుకొన్నాను"

అదీ యోగి మంచితనం. అప్పటికి ఆమెకు అర్థం కాలేదు. అర్థమయ్యేసరికి చాలాకాలం గడచిపో యింది. ఆ పొగరు తలచుకొంటే కమ్మని కాఫీ చేదుగా వుంది.

సునీత్ కిటికీలోంచి చూసింది. చుట్టూ చెట్లు! ఎండపడి ఆకులు మెరుస్తున్నాయి. చెట్లు గాలికి నెమ్మదిగా తలలూపుతున్నాయి. చిలుకలు గుంపుగా వాలాయి. రంగు రంగుల పక్షులు సూర్యుడు మండి పడుతున్నా, చెట్లు అల్లకల్లోలంగా లేవు.

ఆమె మళ్ళీ కాఫీ తెచ్చుకొంది. పొట్లం చేతబుచ్చుకొంది. హాయ్ సునీ అంటూ ఫ్రెండ్ వచ్చింది. వాగుడుకాయ. క్షణం నోరు మూతబడదు. నోరు ఫ్యాక్టరీ. ఉత్పత్తికి కొదవలేదు. కాలు నిలవదు. క్షణమాగదు. మాటా, చేతా, ఒకే స్పీడు.

ఫుట్‌బాల్‌ని మువ్వా? వాడా? ఎవరు ఎవరికి కిక్ ఇచ్చారు? కమాన్ క్విక్. స్పీక్!

'సునీత మాట్లాడలేదు. దుఃఖంగా లేదు. నిర్లిప్తంగా వుంది.

'పోతే మేధావీ!' అంటూ ఫ్రెండ్ వెళ్ళిపోయింది.

విజయ్, తాను మేధావి కాక మరేమిటి? మ్యావాళ్ళ మేథ్స్ ఎం.ఎస్సీ ఎందరు చేశారు? చాలా తక్కువ. ఎందరు చేయగలరు? చాలాకొద్ది. యూనివర్శిటీ ఫస్టు రాగలరా?

చాలా కష్టం రికార్డు బ్రేక్ చేయగలరా? కష్టమే! పి.హెచ్.డి. చేయగలరా? ఇబ్బందే! మా వాళ్లే ఏమిటి? ఎవరు మాత్రం తనతో సమానం? పాతికేళ్ళు రాకముందే తాను సాధించింది ఎవరు మాత్రం సాధించగలరు? తన రికార్డు ఎవరి ఊహకయినా అందుతాయా? తాను చయవలసిన పని చేయగలిగిన పని చేసే సామర్థ్యం ఎందరికుంది?

తన తలకున్న వయస్సును దాటిన వ్యక్తిత్వం తన శరీరానికి ఉంటే ఎంత బాగుండేది. తన తల పరిపక్వమవుతుంటే తన శరీరం పసితనం నింపుకొంది. తన శరీరం చెప్పినట్లు వినకపోతే. వినకపోయి వుంటే-ఇవ్వడేం అనుకొని ఏం ప్రయోజనం?

యోగిని తలుచుకుంటే కోపం వస్తూ వుంది. ప్రేమించాడు. అంగీకరించింది. ఆశలు చూపాడు. కమ్మని భవిష్యత్తు ఊహించుకొంది. మోసగించాడు. ఏడ్చింది. పెళ్ళికి రమ్మన్నాడు. రానంది. చావమన్నాడు-చస్తానంది. అయితే పెళ్ళి- కాకపోతే చావు అంటున్నాడు. సునీతకు చురచురమంది.

నిద్ర మాత్రల పొట్లం పెళ్ళికార్డున్న కవరులో పెట్టింది. కళ్లు తేటపడ్డాయి. క్యాంటీన్ లోంచి కనుచూపు మేర కనిపించే చెట్లు, తీగలు, పొదలు, వూలు, పిట్టలు, సీతాకోకచిలుకలు, ఆశ్చర్యం-ఆ దృశ్యం మనోహరంగా వుంది. తోటి స్కాలరే వచ్చి ఎదురుగా కూర్చుని యోగి పెళ్ళికి వెళతావా సునీ

సునీత ఏమీ మాట్లాడలేదు. నిశ్శబ్దం. ఎంత కాలం గడచిపోయిందో తెలియదు, అకస్మాత్తుగా స్కాలర్ కోసం చూస్తే ఆమె లేదు. చుట్టూ చూచింది. కేంటిన్‌లో చాలామంది స్టూడెంట్స్, స్కాలర్స్, లెక్చరర్సు, తననే చూస్తున్నారు.

తాను నిద్ర మాత్రలు మింగితే స్పృహ తప్పి పడిపోతే, వీళ్ళంతా వెంటనే హాస్పిటల్‌కు తీసుకుపోతారు. ఇక చావుబతుకుల మధ్య పోరాటం. పెద్ద న్యూసెన్స్.

చస్తే ఖచ్చితంగా చావాలి. అంతేకానీ, సందేహంగా చావకూడదు. చావుకు హాస్టల్ రూమే అనుకూలం. కేంటిన్ కాదు. పొట్లం పైకి తీయలేదు.

ఈ నిరాశ, పరాభవం తాను భరించలేదు. హాస్టలుకి పోవాలి లేవబోయింది.

ఎదురుగా లెక్చరరు మంచి లెక్చరరు. ఆమె కదలేదు. ప్రేమికుడు. ఆరాధకుడు, తనకసహ్యం 'హలో' అన్నాడు. ఎదురుగా కూర్చున్నాడు.



**ఖరీదైన కళ్లు**

సినిమాలు హిట్టవ్వాలనే తాపత్రయంతో నిర్మాతలు నానారకాల అగచాట్లు పడుతుంటారు. విపరీతంగా ఖర్చుపెట్టడం, బోలెడు కాస్ట్యూమ్‌లు మార్చడం లాంటివి. శిల్పాశెట్టికి ఓ నిర్మాత రు13,000 విలువైన కాంటాక్ట్లలెన్సును ధరింపచేశాడు ఓ సినిమాలో.

తన కాఫీ సగమిచ్చాడు. తాగనన్నా, తాగమన్నాడు. తాగానన్నా, ఫరవాలేదు తాగమన్నాడు.

తాగుతూ మనిషిని చూసింది. తాననుకొన్నంత వికారంగా లేడు. దగ్గర్నుంచి చూడడం అదే మొదటిసారి.

'డిపార్టుమెంటుకు రావటం లేదా?"

"లేద్సు"

యోగి పెళ్ళి ప్రస్తావిస్తాడనుకొంది. ఆ మాటెత్తలేదు. 'నువ్వు డిపార్టుమెంటుకు రావాలి. నువ్వు చేయగలిగింది చాలా వుంది. నువ్వే చేయవలసిందిగా అలాగ్గే వుండిపోయింది. నీది విలువైన పరిశోధన. నీ వల్ల దేశానికి మేలు'.

కాఫీ అయిపోయింది. వెళ్ళిపోయాడు. ముమ్మవు అతడ్ని పోసుకోలు మనిషి అనుకొంది. కానీ చాలా సీరియస్‌గా లోతుగా వున్నాడు.

నిజమే-కానీ ఇంత నిరాశతో, పరాభవంతో తాను జీవించలేదు. డిపార్టుమెంటుకు పోలేదు. రీసెర్చి చేయలేదు.

ఇంటకీ పోక, డిపార్టుమెంటుకు పోలేక స్కాలర్‌గా ఎంతకాలం తాను హాస్టల్లో ఉండగలదు? ఉండలేదు. ఎంతో కాలం కాదు. ఎన్ని గంటలో కూడా ఉండలేదు. హాస్టల్‌కి పోవాలి. వెంటనే చనిపోవాలి.

పెద్దగా నవ్వు వినిపిస్తే వెనుదిరిగి చూచింది. అతడ్ని కేంపస్ జోకర్ అంటారు. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ కేంపస్ అంతా తిరుగుతూ కనబడుతూ ఉంటాడు. నవ్వటం, నవ్వించడం,' తప్ప అతనికి పనిలేదు.

నిజానికి అతని జీవితం నవ్వులతో నిండిపోలేదు. కటికి దరిద్రుడు, తల్లిదండ్రుల్లేరు. బంధుమిత్రుల్లేరు. ఆస్తిపాస్తుల్లేవు. నానా తంటాలు పడి చదువుకొంటున్నాడు. తెలివైనవాడు. ప్రేమించేనన్న అమ్మాయి. పేదవాడని తెలిసి గొంగళి వురుగులా ముడుచుకుపోతే సీతాకోకచిలుకలా మారేదే కానీ శవం కాలేదు. నవ్వు మాయం కాలేదు. మాసిపోలేదు. పువ్వు విచ్చుకొన్నట్లు నవ్వుతాడు. పసి నవ్వు. బాల్యం చెరిగిపోని, చెదిరిపోని నవ్వు. ఎంత కమ్మని నవ్వు! అతడి జీవితం ఎంతటి విషాదమో, అతడి ప్రవర్తన అంతట వినోదం. అసలు విషాదాన్ని మించిన ఆనందం లేదేమో! లేకపోతే ఎలా నవ్వుతాడు? తానిప్పుడు నవ్వగలదా?

ఎవరితోనో అంటున్నాడు. 'నవ్వే వాళ్లు ఎప్పుడూ నవ్వుతార్రా. ఏడ్చేవాళ్లు ఎప్పుడూ ఏడుస్తూనే వుంటారు. నువ్వు. నవ్వదలచుకొన్నావో, ఏడ్వదలచుకున్నావో, అది నీ యిష్టం. నవ్వదలిస్తే ఎన్ని ఏడుపులయినా కరిగిపోతాయి. ఏడ్వదలచుకున్నావో ఎన్ని నవ్వులయినా మాడిపోతాయి. ఏడవటం అవివేకం-నవ్వటం-నాయనా-సుఖం' నవ్వుతున్నాడు.

సునీత ముఖం దుఃఖంగా లేదు.

ఎవరో అడిగారు.

'మీ అమ్మ ఎక్కడుందిరా?'

'స్వర్గంలో'

'గేరంటీ?'

'సెంట్‌పర్‌సెంట్' నవ్వుతున్నాడు.

సునీతకు తల్లి గుర్తుకు వచ్చింది. తల్లి చచ్చి స్వర్గాన ఉంది. అదృష్టవంతురాలు. అన్ని పీడలు తప్పించుకుంది. ఆకలి, దారిద్ర్యం. అవమానం, దౌర్జన్యం అన్నింటి నుంచి, అంతటి నుంచి విముక్తి పొందింది.

తల్లి ఆత్మహత్య తనకు ఆచరింపదగ్గ మార్గమనుకొంది. తల్లి మరణం మళ్లీ గుర్తుకు వచ్చింది.

తనతండ్రి యోగిలాంటి మగవాడే. తనకూ తన తల్లికీ వచ్చిన కష్టం- తమ మీద, తమ మగవాళ్ళకు మోజు తీరిపోవటమే!

పెళ్ళాడిన తండ్రి మోజు తీరగానే తరిమి మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు.

తనతో స్నేహం చేసిన యోగి, మోజు తీరగానే తనని కాదని, చావమని, పెళ్ళి చేసుకుంటున్నాడు. రెండు జీవితాలూ ఒకటే!

తల్లి లాగే తాను. బ్రతికినా, చచ్చినా అంతే! తనది తల్లి చాలు. తనలో తన తల్లి దాగి ఉంది. ఆమె తను, అమ్మ పాలతో పెరిగిన శరీరం, తన శరీరం, ఈ శరీరం తన అదుపు తప్పింది- ఫలితం అన్యాయం.

ఇక న్యాయం జరగాలి. ఈ శరీరం తన మాట వినాలి. తాను చెప్పినట్టు చావాలి. రూంకు పోవాలి. తనవీ అమ్మ అడుగుజాడలే! అమ్మ గుర్తుకు వస్తూ ఉంది.

భర్త జుట్టు పట్టుకుని, కొట్టరాని చోట కొట్టి, తన్నరాని చోట తన్ని, వీధిలోకి నెట్టేసి, తలుపులు వేసేసుకుంటే, అవమానంతో, దిగులుతో, రోషంతో, ఆకలితో, నిరాశతో, హీనమైన శరీరంతో, నలిగిన గుండెతో, చాలా తీరుబడిగా రైలు పట్టాలెక్కి, వచ్చే రైలు కోసం గంటల

తరబడి వడిగావులు వడి, చావును ప్రశాంతంగా నిశ్చలంగా ఆహ్వానించింది తల్లి. చంకలో ఒక్కగా నొక్క ముద్దుల కూతురితో, ఏడుస్తూ దిగులుగా, ఏకాకిగా–

తానూ ఇప్పుడు ఏకాకే! కాని ఉంటే ఇద్దరు పిల్లలుండేవాళ్ళు.

తల్లి ఒక్క పిల్లతో రైలు పట్టాలెక్కితే, తానిద్దరు పిల్లలతో పోవలసి వచ్చేది. కొంత మేలే!

ఆ రోజు అమ్మను రక్షించటానికి ఎవరూ లేరు. గంటల తరబడి రైలు పట్టాల మీద, రైలు రాకకోసం చూస్తూ కూర్చున్నా ఎవరూ రక్షించలేదు.

కానీ, తన పరిస్థితి వేరు. తనను చాలా కళ్ళు గమనిస్తున్నాయి. ఏమాత్రం సందేహం వచ్చినా తనను బ్రతికించటానికి వీళ్ళంతా తీవ్రంగా ప్రయత్నిస్తారు. తనను వీళ్ళు చావనీయరు.

తల్లి ఎవరికీ అక్కరలేని ప్రాణి. తానలా కాదు.

తల్లికి అండలేదు, ఆదరణ లేదు, తిండి లేదు, పుట్టినిల్లు లేదు, మెట్టినిల్లు లేదు. ఒంటరితనం. ఏకాకి– చుట్టూ నిరాశ.

తనకు అటువంటి పరిస్థితి లేదు, తనకూ పుట్టినిల్లు లేదు. మెట్టినిల్లు ఇల్లు కాదు. తనను కాదన్న వాడున్నట్టే కావాలనుకునే వాళ్ళున్నారు. తన కోసం డిపార్టుమెంటుంది. పరిశోధన ఉంది. భవిష్యత్తు ఉంది. స్కాలర్ షిప్ ఉంది. తిండి ఉంది. తిప్పలుండవు. లెక్చరర్ అవుతుంది. తాను చేయవలసిన పని ఉంది. చేయించవలసిన పని ఉంది. తన పనిని ఆశించే దేశం ఉంది.

రైలు కోసం, చావు కోసం ఎదురు చూసే తల్లిని ఏమాత్రం చూడకుండా రైలు వచ్చింది. ఆగకుండా వచ్చింది. ఆలోచించకుండా వచ్చింది. అయోమయంగా వచ్చింది. అమ్మ రైలుకు ఇంజనుకు ఆనందంగా ఆహ్వానం పలికింది. స్వాగతం చెప్పింది. ఆహ్వానం అందుకున్న రైలు ఆగలేదు.

తల్లీ. చులకనబిడ్డా. పట్టాల మధ్యన తల్లి ఇంజను వచ్చింది. తల్లి సంతోషంగా ఉంది. బిడ్డ ఏడుస్తూ ఉంది. ఇంజను తల్లికి తగిలింది. చంకలో బిడ్డా ఎగిరి అల్లంత దూరంలో పట్టాల మధ్య, స్లీపర్ల మధ్య, రాళ్ళ మీద పడింది. తల్లి నడుం మీదగా ఇంజను ముందు చక్రం దొర్లిపోయింది.

రైలు వెళ్ళిపోయింది. రెండు ముక్కలు అతికితే తల్లి మొండెం. రాళ్ళమీద ఏడుస్తూ పసిపాప. అవ్వ వచ్చింది. ఏడ్చింది. మొత్తుకుంది. ఏడ్చే పాపను ఎత్తుకుంది. పోయిన కూతుర్ని చూసి కుమిలిపోయింది. పాపలో కూతుర్ని చూసుకుని పెంచుకోసాగింది.

సునీత కళ్ళు తుడుచుకొంది. నీళ్ళు రాలేదు. కళ్ళు చెమ్మగిల్లాయి. తన కోసం కాదు, తన తల్లి కోసం.

తనూ ఆరోజే చనిపోవలసింది. పాతికేళ్ళు జీవించింది. వయస్సుతోపాటు చదువు పెరిగింది. శరీరమూ పెరిగింది. అదే అన్ని సమస్యలకు కేంద్రమయింది.

తల్లి బాటే తన బాట.

పాతికేళ్ళలో తానెంత జీవితం చూసింది? ఎంత అర్థం చేసుకొంది?

తన తల్లికి గత్యంతరం లేదు. తనకలా కాదే!

ఆ రోజు తల్లితో పోకపోవడం, ఈ రోజు ఒంటరిగా పోవటానికా?

అప్పుడు చావకపోవటం, ఇప్పుడు చావటానికా?

'హాయ్ సునీ' అన్నాడు యోగి.

కాఫీలు రెండు తెచ్చాడు. 'తాగు' అన్నాడు. ఆమె తాగలేదు. నిర్లిప్తంగా కూర్చుంది.

'తాగు!' గద్దించాడు.

'తాగను' కసిగా చెప్పింది.

ఆమె ముఖం చూడలేకపోయాడు.

కాఫీ తాగుతూ అన్నాడు 'పెళ్ళికి వస్తున్నావు కదా?'

'రాను!'

'చస్తున్నావా?'

'లేదు'

సునీత ముఖం చూడలేకపోయాడు. ఇటువంటి మనిషి అతడికి పరిచయం కాలేదు. కలిగిపోయేదీ. కన్నీరు పెట్టుకునేదీ మాత్రమే తెలుసు. మేక తెలుసు. పులి తెలియదు.

'అదికాదు సునీ!' చేయి పట్టుకున్నాడు. విదిలించి కొట్టింది.

'నన్ను తాక్కు!'

'సునీ– ఏం?'

'నువ్వు అంటరానివాడివి!'

'సునీ!'

'షటప్!'

'సునీ!'

'నన్ను అలా పిలవకు!'

'సునీ!'

'నన్నలా తలవకు'

సునీత లేచింది. పెళ్ళి కార్డు, పొట్లం యోగి ముందు పెట్టింది. 'తీసుకో' అంది. తీసుకున్నాడు.

'ఏమిటిది?' అన్నాడు.

'ఇది నీ పెళ్ళి' కార్డు చూపించింది. 'ఇది నీ చావు' పొట్లం మీద వేలు పెట్టింది.

సునీత కేంటిన్ దాటింది. మెట్లు దిగింది. చెట్లలోకి నడిచింది. రోడ్డెక్కింది. హాస్టల్ వైపు వెళుతూ ఉంది. అస్తమిస్తున్న సూర్యుడు ఆమె నుదుటి మీద వాలుతున్నాడు.



### అయ్యోపాపం

హిందీ సినిమాల్లో మంచి గ్లామరున్న విలన్ గుల్షన్ గ్రోవర్. అతను ఈమధ్య హాలీవుడ్ పై దృష్టి సారించాడు. అయితే ఇతగాడు సుస్మితా సేన్ గురించి, శ్రీదేవి గురించి తెగ ఇదైపోతున్నాడు. ఏంటంటే మహామహా పురుషులనే సొంతం చేసుకోగల వీళ్ళు చాలా సాధారణమైన వ్యక్తులతో నేస్తు కట్టారేమిటీ అని.


## ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi - Shimla - Kulu - Manali - Chandigarh - Delhi | Every Friday | 2,000/- |
| 2. | Delhi - Agra - Jaipur - Delhi (Golden Triangle Tour) | Mon/Wed/Fri (Non-AC) (AC) | 600/- 800/- |
| 3. | Delhi - Jaipur - Ajmer - Pushkar - Fatehpur Sikri-Agra - Mathura - Brindavan - Delhi | Every Monday (Non-AC) (AC) | 800/- 1,000/- |
| 4. | Delhi - Mussorie - Haridwar - Rishikesh - Delhi | Tue/Fri | 500/- |

Fare includes Dormitory accommodation, transport and guide services. We are running, approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi office. LUCKY WINNERS TRAVELLING IN OUR BUSES WILL RECEIVE PRIZES AND MADRAS - SINGAPORE - MADRAS AIR TICKET. Contact our offices at Bangalore Ph : 2262633, Madras Ph : 564864, Hyderabad Ph : 223658, Vijayawada Ph:572227, Bombay Ph.4326895 for advance reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.

**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Department of Tourism Govt. of India)

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

| | |
|---|---|
| 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 5, Phones : 5782932, 5739508 Fax : 011-5751308, | A5, Pavan Palace, Ground Floor, Opp. T.S.R. Complex, Dwaraka Nagar, Visakhapatnam - 530 016. Phones : 545565 & 541099 |

SUVARNA